



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 173 గురువారం 26-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## 90 రోజుల్లో స్థానికం

# ముగించాలి!

### పంచాయతీ ఎన్నికలపై సర్కారుకు హైకోర్టు స్పష్టీకరణ...

- సెప్టెంబరు 30లోపే ఫలితాలు ప్రకటించాలి
- 30 రోజుల్లో ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయాలి
- ఎస్ఈసీ 60 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలి: హైకోర్టు
- ఎన్నికలపై ఇప్పటికే 14 నెలలు ఆలస్యమైంది..
- దానిపై చర్చించే సమయం లేదని ధర్మాసనం వ్యాఖ్య

**హైదరాబాద్, జూన్ 25: రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను 90 రోజుల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎసఈసీ) ఆదేశాలు జారీచేసింది. 30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేసి, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సమ్మతి తెలియజేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. ప్రభుత్వం సమ్మతి తెలిపిన తర్వాత ఫలితాల వెల్లడి సహా మొత్తం ఎన్నికల ప్రక్రియను 60 రోజుల్లో పూర్తిచేయాలని ఎస్ఈసీకి స్పష్టంచేసింది.**




**హైదరాబాద్, జూన్ 25:** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను 90 రోజుల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎసఈసీ) ఆదేశాలు జారీచేసింది. 30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేసి, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సమ్మతి తెలియజేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. ప్రభుత్వం సమ్మతి తెలిపిన తర్వాత ఫలితాల వెల్లడి సహా మొత్తం ఎన్నికల ప్రక్రియను 60 రోజుల్లో పూర్తిచేయాలని ఎస్ఈసీకి స్పష్టంచేసింది. సెప్టెంబరు 30లోగా పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెల్లడించాలని ఆదేశాలు జారీచేసింది. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం పంచాయతీల పదవీకాలం ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికే 14 నెలలు ఆలస్యం చేశారని పేర్కొంది. 2024 జనవరి 31 నాటికే పంచాయతీల గడువు ముగిసిందని తెలిపింది. 14 నెలలు ఎందుకు ఆలస్యం జరిగింది? అది న్యాయసమ్మతమా? కాదా? అనే చర్చలోకి ప్రస్తుత దశలో వెళ్లడం లేదని తెలిపింది.

ఎన్నికల ప్రక్రియలో నాలుగో దశ అయిన రిజర్వేషన్ల ఖరారును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కనీసం 20 రోజులు పడుతుందని ప్రభుత్వం చెప్పగా.. తాము 30 రోజుల గడువు ఇస్తున్నామని తెలిపింది. ఎన్నికలు నిర్వహించి, ఫలితాలు ప్రకటించడానికి ఎస్ఈసీకి 60 రోజుల గడువు ఇస్తున్నట్లు పేర్కొంది. సెప్టెంబరు 30న లేదా అంతకంటే ముందే ఫలితాలు ప్రకటించాలని ఆదేశించింది. కాగా, నల్లగొండ జిల్లా తాకట్లెపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచి కొప్పుల పార్వతి సహా జిల్లాలోని మరో ఆరుగురు తాజా మాజీ సర్పంచులు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంటూ 2024 జనవరి 31న పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై తాజాగా జస్టిస్ టి.మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్ వాదిస్తూ.. పంచాయతీల గడువు ముగిసే తేదీలోపే ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఈ, 243కే, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 నిర్దేశిస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదని చెప్పారు. ఇప్పటికే 14 నెలలు ఆలస్యం చేశారన్నారు. గడువు ముగిసేలోపు ఎన్నికలు పెట్టాల్సి ఉన్నా ప్రభుత్వం, ఎస్ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేకపోతే హైకోర్టును ఆశ్రయించాల్సి ఉన్నప్పటికీ ఎస్ఈసీ ఆ పని చేయలేదన్నారు.

## జులై 4న హైదరాబాద్‌లో

# కాంగ్రెస్ పార్టీ సభ

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే



**హైదరాబాద్, జూన్ 25:** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్.. అందులో భాగంగా గ్రామ, బ్లాకు, మండల కమిటీల అధ్యక్షులతో జూలై 4న హైదరాబాద్‌లో సభను నిర్వహించ తలపెట్టింది. ఆ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేయడానికి అవసరమైన చర్యలపై ఆయన వారికి దిశానిర్దేశం చేయనున్నారు. సభను విజయవంతం చేసే బాధ్యతను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నూతన టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు అప్పగించారు. వారు గురువారం నుంచి తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటించి కమిటీ అధ్యక్షుల నియామకం, వారిని ఖర్గే సభకు తరలించే కార్యాచరణలో నిమగ్నం కానున్నారు. జులై 4న సాయంత్రం గ్రామ, మండల కమిటీల అధ్యక్షులతో ఖర్గే సభ జరగనుంది.

# జీబీ లింక్‌పై న్యాయ పోరాటం

**ఆ ప్రాజెక్టును అడ్డుకొంటాం.. త్వరలో అపెక్స్ కౌన్సిల్**

**ఎన్‌డీఎసఏ నివేదికను అమలు చేయాలి: మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, జూన్ 25 :** ఏపీ చేపట్టిన గోదావరి-బనకచర్ల అనుసంధాన (జీబీ లింక్) ప్రాజెక్టుకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తామని, ఎట్టి పరిస్థితుల్లో ఆ ప్రాజెక్టును అడుకొంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. జీబీ లింక్‌పై ఏపీ ప్రభుత్వం సమర్పించిన నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. జలసౌధలో ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీ (జనరల్) మహ్మద్ అంజాద్ హుస్సేన్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగానే జీబీ లింక్‌కు బీజం పడిందన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ తొలి అపెక్స్ కౌన్సిల్‌లో చేసిన ప్రకటనకు అనుగుణంగానే ఏపీ ప్రభుత్వం 200 టీఎంసీలను తరలించడానికి జీబీ లింక్‌ను తెరమీదికి తీసుకొచ్చిందన్నారు. ఈ ప్రాజెక్టుపై చర్చించడానికి త్వరలోనే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చైర్మన్‌గా, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని కేంద్రం సమాచారం ఇచ్చిందని చెప్పారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లపై

# ప్రత్యేక జీవో

**నెలలోనే ఖరారు చేయాలంటే ఇదొక్కటే దారి?**

**సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**న్యాయ నిపుణులతో సమాలోచనలు**

**ఇప్పటికే ప్రభుత్వానికి కమిషన్ ఆరు నివేదికలు**

**హైదరాబాద్, జూన్ 25:** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారుపై ఎలా ముందుకెళ్లాలన్న విషయంలో సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. నెల రోజుల్లోనే రిజర్వేషన్లు ఖరారు చేసి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలియజేయాలని హైకోర్టు ఆదేశించడంతో.. ఏం చేయాలనేదానిపై సమాలోచనలు చేస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీ ఓవైపు.. న్యాయ పరిమితులు మరోవైపు సర్కారును ఇరకాటంలో పడేశాయి. 90 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సిందేనని ఆదేశించిన హైకోర్టు.. నెల రోజుల్లోనే రిజర్వేషన్లను ఖరారు చేయాలని కూడా నిర్దేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం కేవలం నెల రోజుల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించడం దాదాపు అసాధ్యమే!..

## మా చెరువును కాపాడాలంటూ


# తాల్ల పూస పెల్లి రైతుల ఆక్రందన"

### చెరువులో గోతులు తవ్వి ఆ మట్టితో బఫర్ జోన్ నింపేస్తున్నారు

- వదిలేస్తే భవిష్యత్తు తరాలకోసం చెరువుల మనుగడ ప్రశ్నార్థకమే..
- పెద్ద గోతులు తవ్వినప్పుడు ప్రమాదసూచిక బోర్డులు పట్టించాలి..

6 లో..





"మానుకోట జిల్లా కేంద్రం చుట్టూ ఉన్న చెరువులు దాదాపుగా బఫర్ జోన్స్ అదృశ్యమై కబ్జాకు గురైన మాట వాస్తవమే. వివిధ పత్రికల్లో వివిధ కథనాలు ఆ విషయాన్ని వ్యక్తం చేశారని అందరికీ తెలిసిన నగ్నం సత్యమే. జిల్లా కేంద్రం చుట్టూ ఉన్న చెరువుల మాట అటు ఉంచితే మానుకోట జిల్లా లోని అనేక మండలాల్లో చెరువు మట్టి బంగారం అయిపోయింది. చెరువుల్లో పెద్ద జెసిబి లతో అగాధాలు తవ్వు తున్నారు. మట్టిని రోడ్ల నిర్మాణం, వొండ్రు మట్టి ని ఇటుకల ఫ్యాక్టరి కి తరలిస్తున్నారు. అయితే కొన్ని మండలాల చెరువుల్లో బారి బారి జేసీబీ ల తో తవ్వకాల మూలంగా చెరువుల ముఖచిత్రమే మారిపోతుంది. చెరువు వైశాల్యం ఏటికేటా తగ్గి పోతోంది కట్టకు ఆనుకొని ఉన్న ఎఫ్ టీ ఎల్ తప్ప బఫర్ జోన్ మొత్తం చెరువు మట్టి తో నింపేస్తూ చెరువును డబ్బాలాగ, లేదా చిన్న నీటి కుంటలాగా తయారు చేస్తున్నరు బఫర్ జోన్ మొత్తము వ్యవసాయ భూమిగా మార్చేస్తున్నారు. ఒక్కరిద్దరూ అక్రమంగా రైతులు చెరువు బఫర్ జోన్ ను పూడ్చివేతకు పాల్పడితే అధికారులు చూసి చూడనట్లు ఉంటే గ్రామాల్లోని చెరువు శికాల వద్ద ఉన్న రైతులందరూ అదే పనికి తెగబడుతున్నారు. ఫలితంగా గ్రామాల్లోని చెరువులు కూడా విధ్వంసానికి గురై ప్రకృతి పర్యావరణం జీవవైవిధ్యం సర్వ నాశనం అవుతుందని పర్యావరణ ప్రేమికుల బలమైన అభిప్రాయాలతో పాటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత రెండు సంవత్సరాలుగా తాల్లపూస పెల్లి గ్రామంలోని చెరువులో సుమారు రెండు ఎకరాలు బఫర్ జోన్ చక్కగా నింపేసుకున్న రైతు, అతని పై అధికారుల మోద్దు నిద్రకు ఉదాహరణగా నిలుస్తోంది"

## నాడు రాజ్యాంగ స్ఫూర్తి

# ధ్వంసమైంది

### దేశ చరిత్రలో ఎమర్జెన్సీ కాలం ఒక చీకటి అధ్యాయం

**ప్రాథమిక హక్కులను కాలరాశారు**

**పత్రికా స్వేఛ్ఛను హరించారు**

**నేతలు, విద్యార్థుల్ని జైళ్లలో తొక్కారు**

**నాకు అదో అనుభవపూర్వక అభ్యసనం: ప్రధాని మోదీ**

**ఎమర్జెన్సీ నాటి స్వీయ అనుభవాల సంకలన పుస్తకం ఆవిష్కరణ**




న్యూఢిల్లీ, జూన్ 25: అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) విధించి రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేసిందని ప్రధాని మోదీ ఆరోపించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పక్కకుపెట్టిందని.. పౌరుల ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేసిందని.. పత్రికా స్వేచ్ఛను హరించిందని, భారీ సంఖ్యలో రాజకీయ నేతలు, ప్రముఖులు, విద్యార్థులు, పౌరులను జైళ్లలో తొక్కిందని విమర్శించారు. అసలు ప్రజాస్వామ్యాన్నే సస్పెండ్ చేసిందన్నారు. దీనిని ఏ భారతీయుడూ విస్మరించడని స్పష్టంచేశారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ కాలంలో స్వీయ అనుభవాలను, ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాట సంఘటనలను సంకలనం చేస్తూ ప్రచురించిన 'ది ఎమర్జెన్సీ డైరీస-ది ఇయర్స్ దట్ ఫోర్జ్‌డ్ ది లీడర్' అనే పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. దీనిని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ సంస్థ ప్రచురించింది. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్'లో వరుస పోస్టులు పెట్టారు. ఎమర్జెన్సీ తనకు అనుభవపూర్వక అభ్యసనమని.. ప్రజాస్వామ్య ఫ్రేమ్‌వర్క్ పరిరక్షణ ఎంత కీలకమో తెలియజెప్పిందన్నారు. 'ఈ పుస్తకం ఎమర్జెన్సీ రోజుల్లో నా ప్రయాణాన్ని కాలానుగుణమైన సంఘటనలను వివరిస్తుంది. మాజీ ప్రధాని దేవెగౌడ దీనికి ముందుమాట రాశారు. ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధుడాయన. ఆ సమయంలో నేను ఆర్ఎసఎస్ యువ ప్రచారక్‌గా ఉన్నాను. నాటి చీకటి రోజులు గుర్తున్నవారు, అప్పుడు బాధలు పడినవారు తమ అనుభవాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని కోరుతున్నాను.

# ప్రభుత్వ బడులకు దాతల మరియు తల్లిదండ్రుల సహకారం అవసరం

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లోనే ఉత్తమ విద్యఅందుతుంది - జిల్లా విద్యాధికారి ఏ రవీందర్



**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 25:**

ప్రాథమిక పాఠశాల బలపాలలో ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత అధ్యక్షతన బడి బాటలో 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే 54 మంది విద్యార్థులను మా ప్రాథమిక పాఠశాలలో చేర్చుకోవడం జరిగిందని అన్నారు తల్లిదండ్రులు మమ్మల్ని నమ్మి మా పాఠశాలలో విద్యార్థులను చేర్చినందుకు పాఠశాల తరపున అభినందనలు తెలియజేశారు. బలుపాల ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం ఆమె తెలిపిన వివరాల అనుసరించి. నూతన విద్యార్థులు 54 మందికి మరియు ప్రస్తుత విద్యార్థులు 42 మందికి మొత్తం 96 మంది విద్యార్థులకు దాతలు అంబటి వెంకటనారాయణ , దేవులపల్లి నాగేశ్వరరావు నూతన విద్యార్థులకు బ్యాగులు టీ షర్టు,తాడూరి మల్లికార్జున్ 100 భోజనం ప్లేట్లు, మహబూబాబాద్ డిస్టిక్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గండు మురళి చే టై,బెల్ట్,ఐడి కార్డ్ , ఐలి సుధాకర్ చే 525 నోట్ బుక్స్ పంపిణీనీ చేశారు మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ చేతులమీదుగా దాతల సమక్షంలో విద్యార్థిని, విద్యార్థులకు అందజేసి, ఇంతటి ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించిన దాతలను సత్కరించారుప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన అందుతుందని.. బుధవారం కురవి మండలం బలపాల ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యార్థులను స్వాగతించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే ఉత్తమ బోధన అందుతున్నదని అన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఉద్దేశించి ఏ సబ్జెక్టులో కూడా స్ట్రగ్గలర్స్ ఉండకూడని ,విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యతో పాటు నీతి కథలు,రైమ్స్, చిల్డ్రన్స్ కామిక్స్ బుక్స్ చదివించడం, కమ్యూనికేషన్ స్కిల్స్, మానసిక సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని ప్రాథమిక బలపాల విద్యార్థులను వండర్ కిడ్స్ ల తయారు చేయాలనిసూచించారు. ఈ విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో విద్యావంతులను పూర్వ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను సమన్వయం చేసి, ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేసి కలలను సాకారం చేసుకోవడంలోహెచ్ ఏం సునీతన సన్మానించి, విద్యార్థుల సంఖ్యను 42నుండి 96 పెంచినహెచ్ ఏం సునీత ను మరియు ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. అంతేగాక మీ తల్లిదండ్రుల ముందు హెచ్ఎం గా మీరు ఆశించిన విధంగా అన్ని అభ్యసన సామర్థ్యాలు సాధించడంలో ముందుంటామని హామీ ఇచ్చారనీ, వారికి మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ముఖ్యంగా పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల బలోపేతం కోసం ప్రభుత్వ బడులపై ఉన్న మమకారంతో బడి బాటలో పాల్గొని విద్యార్థుల నమోదుకై కృషిని చేసినందుకుగాను నామ వెంకటేశ్వర్లు, దైద వెంకటేశ్వర్లు, లోడంగి పరుషలింగం, పత్తేపురపు నాగరాజు, పయ్యావుల వెంకటేశ్వర్లు ఈడిగిరాల విష్ణువర్ధన్, పొన్నం ఉపేందర్, కన్నోజు నవీను, బరిగెల ఉమా, చెరుకుపల్లి పద్మ గను సన్మానించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వి. బాలాజీ గారు, జెడ్పి హెచ్ ఎస్ బలపాల హెచ్ ఏం మధుసూదన్ రెడ్డి లక్ష్మీ తండా హెచ్ఎం షహదాన్వాడి సీఆర్పీ ఉమా , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మమత, జ్యోతి, వినోద్, రామారావు గార్లు పాల్గొన్నారు.

# వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరాబ్యాసం

**పలకల పంపిణీ చేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**ఒక లక్ష రూపాయలు విరాళంగా అందించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**తొలి సమయం తొర్రూరు జూన్ 25**

తొర్రూరు పట్టణంలోని నితిన్ భవన్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల కోసం నిర్వహించిన అక్షరాభ్యాసం 10 వేల పలకల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని కొనియాడారు. ఫౌండేషన్ చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ఎంతో ప్రేరణాత్మకంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషిగా తన కుటుంబ ట్రస్ట్ ద్వారా ఒక్క లక్ష రూపాయల తక్షణ విరాళాన్ని ఈ సందర్భంగా అందజేస్తున్నట్టు ప్రకటించారు. .విజ్ఞానమే భవిష్యత్తుకు పునాది అవుతుందన్న దృష్టితో చిన్నారుల్లో విద్యపై ఆసక్తి కల్పించేందుకు, అక్షరాభ్యాసాన్ని ప్రోత్సహిం చేందుకు ఇలాంటి కార్యక్రమాలు అత్యంత అవసరమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని వెల్లడించారు. .ఈ కార్యక్రమంలో వందేమాతరం



ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి..

# తొర్రూర్ మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన

# టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 25**

తొర్రూర్ పట్టణ కేంద్రంలో %వాజ% కాలనీలో మంగళపల్లి సోమాలక్ష్మి మరియు ఎర్ర రాములు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. తొర్రూర్ పట్టణంలోని 12వ వార్డులో ములుకుంట్ల నర్సయ్య గారు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అమ్మాపురం గ్రామంలో మాచర్ల కిరణ్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గుర్తురు గ్రామంలో పంజాల రాజు తాడి చెట్టు మీద నుండి పడగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు .గుర్తురు గ్రామంలో ఏర్పుల సంధ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు..గుర్తురు గ్రామంలో కక్కర్ల శ్రీకాంత్ గారికి ఇటీవల ఆక్సిడెంట్ అవ్వగా వారిని పరావ ర్శించి ఆర్థిక సహాయం అందించారు.గుర్తురు గ్రామంలో పెరబోయిన నాగరాజు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గుర్తురు గ్రామంలో పంజాల సోమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.గుర్తురు గ్రామంలో ఏర్పుల మల్లమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.గుర్తురు గ్రామంలో దుదీపాల వెంకట్రామిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, Nsui నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# ప్రేమకు అడ్డుగా మారిందని ప్రియుడితో కలిసి "తల్లిని హతమార్చిన కూతురు"

## -స్వగ్రామం ఇనుగుర్తి లో ముగిసిన మృతురాలి అంత్యక్రియలు





**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 25:**

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో కళాకారిణి హత్యోదంతం కలకలం రేపింది. ఇనుగుర్తి కి చెందిన సట్ల అంజలి మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక సారథి బృంద సభ్యురాలిగా విధులు నిర్వహిస్తోంది. గత నెలలో ఆమె ఇక్కడ నుండి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీపై వెళ్ళింది. పదేళ్ల క్రితం వరకు కూడా ఇనుగుర్తి లోనే నివాసముంటున్న అంజలి తల్లి ధనమ్మ కూడా కూతురు వద్దే ఉంటుంది. కరోనా సమయంలో ఒకసారి కుటుంబ సభ్యులంతా ఇనుగుర్తికి వచ్చి ఆ తర్వాత లాక్ డౌన్ అనంతరం తిరిగి హైదరాబాదులో ఉంటున్నారు. సొంత కూతురు చేతిలోనే అంజలి హత్యకు గురైన ఘటన తో ఇనుగుర్తి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పోస్టుమార్టం అనంతరం అంజలి భౌతికకాయాన్ని మంగళవారం రాత్రి ఇనుగుర్తికి తీసుకువచ్చారు. సాంస్కృతిక సారథి కళాకారిణి సట్ల అంజలి భౌతిక కాయానికి డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ శ్రద్ధాంజలి ఘటించారు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కూతురు ఆమె ప్రియుడి చేతిలో హత్యకు గురి అయిన సట్ల అంజలి భౌతిక కాయాన్ని అంత్యక్రియల కోసం పుట్టినిల్లు ఇనుగుర్తికి తీసుకువచ్చారు. గత మాసం వరకు జిల్లాలో పని చేసిన అంజలి బదిలీ పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు వెళ్ళిందనీ గత మాసం వరకు ఇక్కడ పనిచేసిన అంజలి స్థానిక కళాకారులతో సామాజిక ఉద్యమాలు, సాంఘిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారథి జిల్లాఅద్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం పది వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సాంస్కృతిక సారథి టీం లీడర్స్ కొమ్మిరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, సంస్కృతిక సారి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, బండ వెంకన్న, దర్శనం యుగేందర్, ప్రవీణ్, నరేష్, డప్పు శీను , పాషా, ఐలేష్ , తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఇల్లందు సిఐ సస్పెండ్

**ఉత్తర్వులను జారీ చేసిన మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి**

**తొలి సమయం భద్రాద్రి కొత్త గూడెం జూన్ 25**



భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందుకు గాను మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఇల్లందు సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసారు.పోలీసు అధికారులు గానీ,సిబ్బంది గానీ ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖాపరమైన విచారణ జరిపి క్రమశిక్షణాచర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేసారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జూన్ 25**

సుజాతనగర్ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు.యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణకై అవగాహనా వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ మండల కేంద్రంలోని ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులదృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు.గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మత్తుకు బానిస అవడానిని అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు ,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము ,సుజాత నగర్ ఎస్సై రమాదేవి కళాశాల ఛైర్మన్ అరికెల భాస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు SHO ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిన మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25**



భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లీదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందులకు గాను మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ ఇల్లందు సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.పోలీసు అధికారులు గానీ,సిబ్బంది గానీ ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖా పరమైన విచారణ జరిపి క్రమశిక్షణా చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేసారు.

# పరిశ్రమల స్థాపన తోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుంది

**డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ( డిఈఈటి ) నమోదుకు చర్యలు చేపట్టాలి**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలి...**

**జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25**

పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవుత్సాహికపారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి టీజీ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావే శాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు అని అన్నారు. వారికి అన్ని రకాల అర్హతలు ఉంటే త్వరితగతిన స్థాపనకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా టీజీ ఐపాస్, టీప్రైడ్, పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డిఆర్డిఏ ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీజీ ఐపాస్ కింద పరిశ్రమలకు కావలసిన వివిధ రకాల అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి సురక్ష బీమా వయోజన మరియు జీవనజ్యోతి బీమా యోజన పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకల తయారీ తో షెడ్యూల్ నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ మరియు మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వారికి ఏ రంగంలో శిక్షణ అవసరము తెలుసుకొని ఆ రంగంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో బయోచార్, ఏబిసిడి డ్రైవ్ లు పై అవగాహన కల్పించాలన్నారు. ఐ టి ఐ లు, పాలిటెక్నిక్ కళాశాలలు మరియు నవ లిమిటెడ్ వారు సమన్వయంతో ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకలతో వర్క్ షెడ్లు నిర్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ వారు జిల్లాలోని ఐటిఐ విద్యను చదువుతున్న విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. స్కిల్ సెంటర్ ల ద్వారా జిల్లా వ్యాప్తంగా యువతకు వ్యవసాయ రంగ పరిశ్రమల పై శిక్షణా తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డిఈఈటి ) ఈ యాప్ లో నమోదు అవ్వడం ద్వారా విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలను అర్హత ప్రకారం ప్రైవేటు రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ ఉపాధి కోర్సులను చదివిన విద్యార్థులు డి ఈ ఈ టి లో నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. విద్యార్థులందరూ దీనిలో నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖ ఏడి రమేష్, మైనింగ్ ఏడి దినేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత ఇందిరమ్మ ఇంటి జాబితాలో పూర్తి విచారణ జరిపి నిరుపేదలకు న్యాయం చేయాలి

**సిపిఐ ఆధ్వర్యంలో జూలూరుపాడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**

**రేషన్ కార్డులు, పించన్లు తక్షణమే ఇవ్వాలి - సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడ్ జూన్25**

జూలూరుపాడు మండలంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మంజూరులో అవకతవకలపై తక్షణమే విచారణ జరిపి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో జూలూరుపాడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో మితిమీరన రాజకీయ జోక్యం వలన అర్హులైన నిరుపేదలకు పథకాన్ని దూరం చేసి అనర్హులకు పెద్దపీట వేసి వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయటం మంచిది కాదని, అనేక గ్రామాల్లో ఇల్లు ఉన్నవారికి మరల ఇల్లు మంజూరు చేశారని , ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ నిజమైన నిరుపేదలకు అన్యాయం జరిగిందని విమర్శించారు ప్రజా పాలనలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి నేటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని , ప్రజలు కార్యాలయం చుట్టూ తిరుగుతూ సకాలంలో రాక తీవ్రస్థాయిలో నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను పంపిణీ చేయాలని కోరారు, మండలంలో దాదాపు 5 సంవత్సరాల నుంచి దరఖాస్తు చేసుకొని వృద్ధాప్య వితంతు, వికలాంగుల పెన్షన్లు , రాక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని తక్షణమేమంజూరు చేయాలని కోరారు, అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాసిల్దార్ కు అందజేశారు , ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్



మీరా, సీపీఐ నాయకులు, గుండె పిన్ని మధుసూదన్ రావు యాస రోశయ్య, %ంఎ%, చాంద్ పాష గుడిమెట్ల సీతయ్య ,చెరుకుమల రామకృష్ణ, రాజేశ్వరరావు, కంచర్ల రాఘవేంద్రరావు, కల్తీ కృష్ణయ్య, అనుమల అశోక్, కొండ వీరయ్య, కొమ్ము రాంబాబు, %ంఎ% బుడేను గార్లపాటి శివకృష్ణ, బరగడ రమేష్ పసుపులేటి పవన్, కిరణ్ , సాయి, బబ్లు , సందీప్ పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛభారత్ గ్రామీణ లో ఉత్తమ ర్యాంకు సాధించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తొలి సమయం వరంగల్ జూన్ 25**

స్వచ్ఛభారత్ గ్రామీణ్ లో జిల్లా ఉత్తమమైన ర్యాంక్ సాధించుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ గ్రామీణ్ జిల్లాస్థాయి శిక్షణకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ త్రాగునీటి పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం గ్రామాల స్వచ్ఛత స్థాయిని అంచనా వేయడానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 ద్వారా పారిశుద్ధ్య ప్రమాణాల ఆధారంగా జిల్లాలకు ర్యాంకులను ,ప్రకటిస్తుందని,ఇందులో నాలుగు అంశాల ఆధారంగా పారిశుద్ధ్య అంశాలను సేకరించి జిల్లాల స్వచ్ఛత స్థాయిని సేవ స్థాయి పురోగతి, గ్రామాల్లో స్వచ్ఛత స్థితి , క్షేత్రస్థాయిలో పరిశీలన, వ్యర్థ కేంద్రాల నిర్వహణ, పౌరుల అభిప్రాయాల సేకరణ వంటి అంశాలపై స్వతంత్ర ఏజెన్సీ సర్వే చేసి ర్యాంకులను ప్రకటిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆయా అంశాలను సమర్థవంతంగా నిర్వహిం చుటకు రాష్ట్రస్థాయిలో ఎస్ బి ఎం కన్సల్టెంట్లకు ఇదివరకే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారు మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కల్పించాలన్నారు. ఒక గ్రామాన్ని ఆయా విభాగాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఆయా పారామీటర్లు అమలయ్యేలా చర్యలు తీసుకుంటూ వెయ్యి మార్కులప్రశ్నావళిని పూరించి సమర్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పరిశుభ్రత పెంపొందించడానికి బహిరంగ మలవిసర్జనను నిర్మూలించడానికి అవగాహన కల్పించాలని, ఘన, ద్రవ వ్యర్థాలు సమర్థవంతంగా నిర్వహించే విధానాలు పద్ధతులు గ్రామీణ ప్రజలకు వివరించాలని, ప్రజలు పరిశుభ్రమైన జీవనశైలిని అవలంబించే విధంగా పరిశుభ్రత ప్రాముఖ్యత వివరించాలని, పరిశుభ్రత పాటించడానికి ప్రజల్లో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత మెరుగు పడడం తోపాటు జిల్లా ప్రజల ఆరోగ్యం జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత ూా ఇందిరమ్మ ఇళ్లకు జిల్లాలో ఇసుక సమస్య లేదని, ములుగు జిల్లాలోని ఎటునాగారం మండలం మానసపల్లి ఇసుక రీచ్ నుండి లబ్ధిదారులు మెట్రిక్ టన్నుకు రవాణా చార్జీలతో కలిపి సుమారు 550 రూపాయలతో పొందవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 35 వేల తెల్ల రేషన్ కార్డుల సర్వే పక్షం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, జ్ఞానేశ్వర్,, డిడబ్ల్యూఓ రాజమణి, డిపిఓ, డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ

## చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**తొలి సమయం వరంగల్ జూన్ 25**

హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు.ముందుగా ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి అక్కడున్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఎంత శాతం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అయిందని, కొత్త యూనిఫామ్స్ విద్యార్థులకు ఇచ్చారా, ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాలు చెబుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలోని 6, 9వ తరగతు లను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాల ప్రాంగణంలోని మధ్యాహ్న భోజనం వంట గది వద్ద వంటలు కలెక్టర్ పరిశీలించారు.అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల హాజరు ను పరిశీలించి కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, స్థానిక తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంఈవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన

# కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 25:**

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, బుధవారం బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన నామలపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. విడతల్లో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం సహాయం అందుతుందని అన్నారు. త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యచరణ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించిన విధంగా జిల్లాలో ప్రత్యేక నోడల్ అధికారులను నియమించి ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చిన ఐ టి డి ఏ, పట్టణ గ్రామలాల దరఖాస్తుల లబ్ధిదారులకు 85 శాతం గ్రౌండ్లో పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయడం జరిగిందని, ప్రొసీడింగ్ కాపీలను కూడా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు, మహిళ సంఘాలలో సభ్యులుగా ఉన్న వారికి నిర్మాణం నిమిత్తం బ్యాంకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు,అనంతరం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాదులకు సంబందించిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, డాక్టర్ విజయ్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం జూన్ 25**

చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ పరిధిలో గల చుంచుపల్లి పంచాయతీ లో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. పంటపొలాలు పక్కన ఇంటి జాగ కొనుగోలు చేసి నూతనంగా నిర్మాణం చేపట్టిన గది లో మృతదేహం వెలుగు చూడటం అనేక అనుమానాలకు తావిస్తోంది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో విచారణ చేపడుతున్నారు. ఘటన స్థలంలో పరిశీలిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

తొలి సమయం

గురువారం,జూన్ 26, 2025

## బూర్గంపాడు ఘటనలో నివేదిక కోరాం

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**సురేఖతో ఫోన్ లో ఘటన వివరాలు తెలుసుకున్న మంత్రి సీతక్క**

**తొలి సమయం వరంగల్ జూన్ 25**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని ఇరవెండి ఫారెస్ట్ బీట్లో లోని కొసగుంపు వలస ఆదివాసీ గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనపై తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఫారెస్ట్ భూమికి కందకాలు తవ్వేందుకు వెళ్లిన జేసీబీని కొసగుంపుకు చెందిన వలస ఆదివాసీ మహిళలు అడ్డుకున్న నేపథ్యంలో చోటు చేసుకున్న ఘర్షణ విషయంలో మంత్రి సురేఖ, జిల్లా అటవీ అధికారులను, జిల్లా ఉన్నతాధికారులను నివేదిక కోరుతానని చెప్పారు. ఈ మేరకు మంత్రి సురేఖ మీడియాకి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కందకాలు తవ్వకుండా జేసీబీకి అడ్డుగా మహిళలు బైఠాయించగా, ఫారెస్ట్ అధికారులు మహిళలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వలస ఆదివాసీ మహిళలకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నదని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఇదే విషయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కూడా మంత్రి సురేఖతో ప్రత్యేకంగా ఫోన్ లో మాట్లాడారు. నివేదిక వచ్చిన తర్వాత తదనుగుణంగా ముందుకు వెళదామని అటవీ మంత్రి సురేఖ, సీతక్కకు హామీనిచ్చారు.

## బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉండేసరికి,మహిళల సమస్యలు, ప్రజలు ప్రజా సంక్షేమం భలే గుర్తుకొస్తాయి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తోటా దేవి ప్రసన్న**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతనమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లోకొత్తగూడెం నియోజకవర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట దేవి ప్రసన్నమాట్లాడుతూ.... కెసిఆర్ కు కేటీఆర్ కు హరీష్ రావుకు కవితకు 10 సంవత్సరాలు మహిళలు గుర్తురాలే. తెలంగాణ ప్రజలు గుర్తు రాలే తెలంగాణలో ప్రజల యొక్క కష్టాలు సమస్యలు గుర్తురాలే ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత అన్ని గుర్తుకొస్తున్నాయి ఇప్పుడు ఒక్కొక్కరు గింజుకుంటున్నారు దేనికి అంట. 10 సంవత్సరాల లో మీ జాలి హృదయం ఎక్కడికి పోయిందిమీరు ఇచ్చిన మాటలు ఎక్కడికిపోయినాయ్. మహిళలకు తెలంగాణ వచ్చిన తర్వాత మీరే కదా రాజ్యమేలుండ్రు..... మహిళ ఆదరణ లభించకపాయే మహిళా పథకాలు సంక్షేమం విస్మరించిండ్రు కనీసము మీ క్యాబినెట్లో మహిళలకు స్థానము ప్రతిపక్షముగా మేము కాంగ్రెస్ వాళ్ళం పోరాడితేనే ఇచ్చారు మీరు మర్చిపోయారేమో కానీ. కాంగ్రెస్ పార్టీ అట్ల కాదు 2023 డిసెంబర్ 7న గద్దెక్కిన కాంగ్రెస్ స్త్రీ సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందిఆడబిడ్డల మొహాల్లో నవ్వులు చూస్తా వున్నారు కాంగ్రెస్ సర్కార్ మహిళలకు పెద్దపిట్ట వేసింది సీతక్క సురేఖ అక్క లాంటి వాళ్లకు క్యాబినెట్లో అవకాశం దక్కింది కార్పొరేషన్ లో మరింత మంది మహిళలను తీసుకోవడం జరిగింది బీసీ కమిషన్ గా మహిళా సభ్యులను చేర్చుకోవడం జరిగింది మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళలను ఓనర్లుగా చేసినటువంటి ఘనత కాంగ్రెస్కే దక్కింది మహిళలను,వ్యాపారవేత్తలుగా పరిశ్రమకవేత్తలుగా తీర్చిదిద్దుతూ వడ్డీ లేని రుణాలను అందిస్తున్నది200 యూనిట్ కరెంటు తో పాటు సన్న బియ్యాన్ని 500 సబ్సిడీ గ్యాస్ ను అందిస్తున్నది ఇవేవీ పాపం బి ఆర్ఎస్ కళ్ళకు కనిపియ్యట్లే వాళ్లకు పచ్చకామెర్లు వచ్చినాయి. కాబట్టి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నటువంటి చోట లీడర్లు బడా లీడర్లు.... చెప్పినవి చెప్పనివి అన్నిటిని కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తూ అప్పులలో కూరుకుపోయిన ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయిస్తూ..మహిళా క్యాంటీన్లతో పాటు చెప్పినవి చెప్పనివి అన్నిటిని కూడా అందిస్తూ మహిళా అభ్యున్నతికి పాటుపడుతున్నటువంటి కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇంద్రమ్మ రాజ్యంలో మహిళా సోదరీమణులు అందరూ కూడా సంతోషంగా ఉన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే మహారాణులుగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కాయం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ , మహిళా కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బోడ దివ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి, హైమా, రమాదేవి, శారద, పద్మ, విద్య, అరుణ, శ్రీలక్ష్మి భవాని,విజయలక్ష్మి,పద్మ, శ్రీలత రెడ్డి, సుశీల, రాజేశ్వరి,రజనీ,వార్డు మెంబర్ మాజీ సర్పంచులు మహిళా కాంగ్రెస్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు



# మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వి-హబ్ సీఈవో సీతా, ఇతర అధికారులు**



**తొలి సమయం వరంగల్ జూన్ 25**

హనుమకొండ పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను దృఢ సంకల్పంతో ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం ( ఓరియంటేషన్ ప్రోగ్రాం )ను సెర్ప్, వి-హబ్, డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మొక్కలు నాటారు. జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిలోఒక మహిళ ప్రాథమికంగా చిన్న పారిశ్రామికవేత్తగా అంచెలం చలుగా ఎదగడానికి ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. ఆలోచన, ఉత్సాహం ఉంటే సరిపోదని దానికి ఎంతోమంది సహకారం అవసరమని అన్నారు. ఒకరోజు పేపర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా, కోటీశ్వరులను చేయాలనే వివరాలతో కూడిన వార్తను తాను చదివిన తర్వాత పరకాల నియోజకవర్గంలోని మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలని బలమైన సంకల్పం తనలో కలిగిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా అండగా నిలిచారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే జిల్లా కలెక్టర్, డిఆర్డిఎ, వి-హబ్ అధికారులతో పలుమార్లు సుదీర్ఘంగా చర్చించి పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్ తో పాటు మహిళా డెయిరీ, ఏర్పాటుకు కార్యరూపం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వీ హబ్ అధికారులు తాను ఊహించిన దానికంటే ఎక్కువగా పనిచేశారని, అందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజ ేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలనే ఆలోచన తనదని, దాన్ని కార్యరూపం దాల్చేలా చేసింది జిల్లా కలెక్టర్, డిఆర్డిఓ, ఇతర అధికారుల కృషి, సహకారంతోనే సాధ్యమవుతు ందన్నారు. మహిళా శక్తిని తట్టుకునే శక్తి ఈ ప్రపంచంలో దేనికి లేదని, సాధ్యము కాదు అని అన్నారు. ఒక ఇంట్లో మహిళ ఆలోచనా విధానంతోనే ఆ కుటుంబంలోని భవిష్యత్ తరాలు బాగుంటాయని పేర్కొన్నారు. అందుకే మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఆలోచన చేసి ముందుకు సాగాలని అన్నారు. తాను తొలిసారిగా 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికై వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. 1999లోను దేశంలో మరెక్కడా లేని విధంగా పాకాల మహిళా బ్యాంకును ఏర్పాటు చేశామని, ఇప్పుడు దాని మూలధనం రూ. ఐదు కోట్ల టర్నోవర్ తో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఆనాడే ప్రతి మండలంలో మహిళా సమైక్య భవనాలను నిర్మించామన్నారు. పాకాల మహిళా బ్యాంక్ నేటికి విజయవంతంగా సాగుతుం దంటే మహిళల క్రమశిక్షణ, అంకితభావమేనని అన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థిక పురోభివృద్ధిని సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్, డెయిరీ, స్టిచ్చింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందించడానికి తనతో పాటు అధికారులు ఉన్నారని, ఇక మీరే అభివృద్ధి చెందాలని మహిళలను ఉద్దేశించి అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో తయారయ్యే వస్తువులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి కూడా వి-హబ్ తోడ్పాటునందిస్తుందన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కలెక్టర్, అధికారుల సహకారంతో దేశంలోనే పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కు ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. దీనికి మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా డెయిరీ ని వచ్చే నెలలో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళలు సాధికారతను సాధించాలని అన్నారు. మహిళలు అత్యున్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల అభివృద్ధికి విహబ్ ను ఏర్పాటు చేసిందన్నారు. వి హబ్ ద్వారా మహిళలు చేసే బిజినెస్ ను ప్రోత్సహించాలి, మార్గ నిర్దేశం, మార్కెటింగ్ చేయడానికి, నిధులు సమకూర్చడం చేస్తుందన్నారు. వి హబ్ వివిధ కార్యక్రమాలను చాలా విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. ఖమ్మం లో తాను పనిచేసినప్పుడు వి హబ్ భాగస్వామ్యం తో మహిళా ఫెడరేషన్ ద్వారా మిర్చి కొనుగోలు చేసి సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు ఆ మహిళా సంఘాలకు వచ్చాయన్నారు. మహిళలు ఏదైనా చేయాలనుకుంటే లిమిట్స్ లేవన్నారు. మహిళలు ఏదైనా చేయడానికి ముందుకు వచ్చినట్లయితే శిక్షణ ఇవ్వడానికి, తప్పకుండా ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రపంచ కుబేరులలో టాప్ 5 లో ఉన్న వారెన్ బఫెట్ ను ఒకరు అడిగిన ప్రశ్నకు సమాదానమిస్తూ మహిళా సాధికారత ఆ రోజుల్లో ఉంటే తాను ఈ స్థాయికి వచ్చేవాడిని కానని అన్నారట. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు మహిళా సాధికారతకు ఎంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు పేరొందిన శిక్షణ సంస్థలను వచ్చేటట్లు ఎమ్మెల్యే కృషి చేశారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీ హబ్ సీఈవో సీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక బలాన్ని వీ హబ్ అందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తామన్నారు. లాదేళ్లలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ జాతీయస్థాయిలో రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్, మహిళా డెయిరీ ఏర్పాటు గురించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, వీహబ్ ప్రతినిధులు, పరకాల నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎల్ బి. నగర్ షాదీ ఖానా ఉర్దూ భవన్ పరిశీలించిన

# ఉర్దూ అకాడమీ అధ్యక్షులు తాహెర్ బిన్ హమ్దాన్

**తొలి సమయం వరంగల్ జూన్ 25**

వరంగల్ ఎల్.బి నగర్ లో నిర్మాణము జరుగుచున్న ఉర్దూ షాదీ ఖానా భవనము ను పరిశీలించిన ఉర్దూ అకాడమీ అధ్యక్షులు తాహెర్ బిన్ హమ్దాన్,హైదరాబాద్ నుంచి వరంగల్ హన్మకొండ లో వారి యొక్క సిబ్బంది తో పాటు బుధవారం వరంగల్ పర్యటనలో భాగంగా పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ దీనికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఎల్.బి. నగర్ ఉర్దూ షాదీ ఖానా భవనము ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి భవనము పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే స్థానిక ఎం.ఎల్.ఎ. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖా సహకారముతో ప్రభుత్వ నిధులు మంజూరి చేసి పూర్తి చేస్తామని తెలిపారు. దీనికి చేయాల్సిన అభివృద్ధి గురించి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖా అధికారి డా.టి. రమేష్, వరంగల్ తహసిల్దార్ ఎం.డి. ఇక్బాల్, సహాయక ఇంజనీర్ భరత్ తో చర్చించారు ఇట్టి భవనము పూర్తి చేయుటకు కావాల్సిన నిధుల కొరకు తగిన అంచనాలు తయారు చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు మరియు మైనారిటీలు అందరు ఐక్యమత్యంగా ఉంటూ సంక్షేమ పతకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హమ్దాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వమూ మైనార్టీల సంక్షేమానికి కట్టు బడి ఉందన్నారు వరంగల్ జిల్లా లో ఉర్దూ అకాడమీ ద్వారా మంజూరి అయినటువంటి పనుల పూర్తికి తగిన చర్యలు చేపట్టి త్వరలో ప్రారంభించే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి



కార్యక్రమములో శివ, కృష్ణ రావు, అసిస్టెంట్ డైరెక్టర్, ఉర్దూ అకాడమీ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు సురేష్ జోషి, మొహమ్మద్ ఫుర?న్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులూ మొహమ్మద్ ఆయుబ్, చాంద్ పాషా, అజమ్, సిరాజ్ అహ్మద్, సయ్యద్ అక్బర్ సర్వర్ మొహియుద్దీన్ ఘూజీ ఇతర మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లపై దాడి చేయడం సిగ్గు చేటు

**కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి ని రాసినందుకే దాడులు చేస్తారా**

**భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి - బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్**

**తొలిసమయం కొత్తగూడ జూన్ 25**

మంత్రి సీతక్క నియోజకవర్గ పరిధిలో ని తాడ్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చెటని బిఆర్ఎస్



కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ అన్నారు. బుధువారం ఓ ప్రకటనలో బానోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ... సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. మంత్రి గా వున్నా సీతక్క ఘటన పై ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని తెలిపారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

తొలి సమయం



# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా**

**సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25** యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణకై అవగాహనా వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో వేపలగడ్డ నందు గల ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థులదృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు.గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు .మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగా హనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగు తుందని అన్నారు.మత్తుకు బానిస అవడానిని అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితుల వ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత ,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,సుజాత నగర్ ఎస్సై రమాదేవి మరియు కళాశాల ఛైర్మన్ అరికెల భాస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్ట పడతా

**గాంధీభవన్ లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ గా నియామక పత్రం అందుకున్న నాగా సీతారాములు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25** హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ భట్టి విక్రమార్క ఇటీవల నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉంటానన్నారు. పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకుని సమిష్టిగా ముందుకు వెళ్తానని, కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు వస్తుంది అని చెప్పడానికి తానే నిదర్శనమన్నారు. స్టూడెంట్ ఆర్గనైజేషన్ నుండి మొదలై మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల వరకు ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్ళు, అవమానాలు, అరెస్టులు, ఉద్యమాలు అన్ని చూసుకుంటా కేవలం పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం కోసం గత 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగిన తనకు గతంలో టీపీసీసీ మెంబెర్ గా ఇప్పుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఆశావాహుడిగా ఉండి తనకు టికెట్ దక్కనప్పటికి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్నికల్లో పార్టీ లైన్ దాటకుండ ప్రచారం చేసిన వ్యక్తిత్వం తనదన్నారు. కష్టపడి పని చేస్తే అధిష్టానం గుర్తుంచి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మహా వృక్షమని, ఆ నీడలో అందరం కలిసి సమిష్టిగా పని చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భాద్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,చైర్ పర్సన్ సోనియా గాంధీ,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల



నాగేశ్వరావు పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి , రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లకు నాగా సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత సన్మార్గంలో నడవాలి డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**ఎస్సైలు కుశ కుమార్, రవి కుమార్ - మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం**

**స్వయంగా మాధక ద్రవ్యాల పోస్టర్లను అతికించిన ఎస్సై కుశ కుమార్**







**తొలిసమయం కొత్తగూడ జూన్ 25** విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు దూర ంగా ఉండాలని కొత్తగూడ, గంగారం మండ లాల ఎస్సై లు కుశ కుమార్, రవి కుమార్ లు అన్నారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో మాధక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి మండలంలోని అన్ని పాఠశాలల్లో,జూనియర్ కళాశాలలో, అన్ని గ్రామాలల్లో విద్యార్థులకు, యువతలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సైలు కుశ కుమార్ మాట్లాడుతూ.. మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని కూడా జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి స్వయంగా ఎస్సైలు మాధక ద్రవ్యాల పోస్టర్లను అతికించారు ఈ కార్యక్రమం లో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, పద్దయ్య, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారయ్య, వార్డెన్లు ప్రభాకర్,కర్ణాకర్ కానిస్టేబుల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాల కోసం కాదు జీవితాల కోసం చేసే సమ్మె

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి**

**అధికారులకు సమ్మె నోటీసులు అందించిన కార్మిక సంఘాలు....**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూన్ 25** జులై 9 వ తారీఖున జరిగే కార్మికుల సమ్మె జీతాల కోసం కాదని కార్మికుల జీవితాల కోసం చేసే పోరాట సమ్మె అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పలువురు అధికారులకు ఆయా రంగాల సమ్మె నోటీసులను అందించారు. ప్రధానంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ రమాదేవికి సమ్మె నోటీసులు అందించారు అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో డిసిహెచ్ రవీంద్ర నాయక్ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణాలకు జులై 9 తారీకున జరిగే సమ్మె నోటీసులు అందించి కార్మిక సమ్మెకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రమక్రమంగా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో కూటమి సర్కార్ కార్మికుల పనిగట్టల సవరణ చట్టాన్ని తీసుకువచ్చి 12 గంటల పని విధానాన్ని తీసుకొస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకే చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి నిరంకుశ పాలనను మోడీ చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జూలై 9 తారీఖున భారతదేశవ్యాప్తంగా కార్మికులందరూ సమ్మెకు సిద్ధమయ్యారని కార్మికుల జీవితాల కోసం చేసే ఈ సమ్మెకు అధికారులు సహకరించాలని కోరారు. ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు ఆరు నెలలకో ఓసారి జీతాలు ఇస్తూ కార్మికుల ఆకలి బాధలతో పనిచేపిచ్చుకుంటున్నారని జీవో ప్రకారం జీతాలు కూడా చెల్లించడం లేదని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సైతం నెలలు తరబడి బిల్లులు రాక అప్పులు చేసి పిల్లలకు అన్నం వండి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని జూలై 9 వ తారీఖున సమ్మె తలబెట్టామని ఈ సమ్మె విజయవంతానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పారెల్లి సంతోష్ కుమార్ పిలక శివకుమారి రమ గీత మమత, వరలక్ష్మి రాజేశ్వరి, దమయంతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ప్రశ్నిస్తే కొడతారా

**జర్నలిస్ట్ లపై దాడి చేయడం సిగ్గు చేటు**

**కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి ని రాసినందుకే దాడులు చేస్తారా...**

**భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి**

**బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్**

**కొత్తగూడ జూన్ 25 తొవ్వ:** మంత్రి నియోజకవర్గ పరిధిలో ని తాడ్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చెటని బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ పేర్కొన్నారు. సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు.దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని తెలిపారు.

# తెగిన చెరువు కట్ట పనులు ప్రారంభం

**నర్సింహులపేట,జూన్. 25**

మండలం లోని రామన్న గూడెం గ్రామంలో గత సంవత్సరం భారీ వర్షాలకు తెగిన చెరువు కట్టకు డోర్నకల్ శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ రామచ ంద్రనాయక్ సహకారంతో నిధులు మంజూరు ఇప్పించి యుద్ధ ప్రతిపాదికన చెరువు గండి పూడ్చే కార్యక్రమంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ దాసరోజు రాజశేఖర్, రామన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, కొండ్రెడ్డి శ్రీనివాస్, మొహమ్మద్ జానీ ,చుక్క ముత్తయ్య, మేక శ్రీనివాస్ కుజల సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# RNI లేని పత్రికలపై వేటు

**రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కు ఆదేశాలు .... త్వరలో జిల్లా DPRO లకు ఉత్తర్వులు**

**,డెస్క్ ,జూన్ 25:**

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పై అ సత్య వార్తలు ప్రచురిస్తూ , దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని %=చీ×% లేని పత్రిక లు సత్య దూరం లేని వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాధికంగా పి డి ఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్ నరహరి నాగేశ్వర ప్రసాద్ ,PRG న్యూ ఢిల్లీ అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు పిర్యాదు పై లోతుగా అధ్యయనం చేసి లేని పత్రికలపై వేటుకు రంగం సిద్ధం చేసింది కఠిన ఆదేశాలు జరీ చేస్తూ ఇక ముందు లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడబోవద్దని , అలాగే పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందుపరిచి ఉత్తర్వులు జారీచేసింది దీని గమనించి రాష్ట్ర జిల్లా పౌరసంబంధాల అధికారులు పరిగణించాలని ఆర్ ఎన్ ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల అధికారులు సేకరించి రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జరీ చేశారు .

# మా చెరువును కాపాడాలంటూ
# తాల్ల పూస పెల్లి రైతుల ఆక్రందన"


## చెరువులో గోతులు తవ్వి ఆ మట్టితో బఫర్ జోన్ నింపేస్తున్నారు

- వదిలేస్తే భవిష్యత్తు తరాలకోసం చెరువుల మనుగడ ప్రశ్నర్ధకమే..
- పెద్ద గోతులు తవ్వినప్పుడు ప్రమాదసూచిక బోర్డులు పట్టించాలి..

**"మానుకోట జిల్లా కేంద్రం చుట్టూ ఉన్న చెరువులు దాదాపుగా బఫర్ జోన్స్ అదృశ్యమై కబ్జాకు గురైన మాట వాస్తవమే. వివిధ పత్రికల్లో వివిధ కథనాలు ఆ విషయాన్ని వ్యక్తం చేశారని అందరికీ తెలిసిన నగ్నం సత్యమే. జిల్లా కేంద్రం చుట్టూ ఉన్న చెరువుల మాట అటు ఉంచితే మానుకోట జిల్లా లోని అనేక మండలాల్లో చెరువు మట్టి బంగారం అయిపోయింది. చెరువుల్లో పెద్ద జెసిబి లతో అగాధాలు తవ్వ తున్నారు. మట్టిని రోడ్ల నిర్మాణం, వొండ్రు మట్టి ని ఇటుకల ఫ్యాక్టరి కి తరలిస్తున్నారు. అయితే కొన్ని మండలాల చెరువుల్లో బారి బారి జేసీబీ ల తో తవ్వకాల మూలంగా చెరువుల ముఖచిత్రమే మారిపోతుంది. చెరువు వైశాల్యం ఏటికేటా తగ్గి పోతోంది కట్టకు ఆనుకొని ఉన్న ఎఫ్ టీ ఎల్ తప్ప బఫర్ జోన్ మొత్తం చెరువు మట్టి తో నింపేస్తూ చెరువును డబ్బాలాగ, లేదా చిన్న నీటి కుంటలాగా తయారు చేస్తున్నరు బఫర్ జోన్ మొత్తము వ్యవసాయ భూమిగా మార్చేస్తున్నారు. ఒక్కరిద్దరూ అక్రమంగా రైతులు చెరువు బఫర్ జోన్ ను పూడ్చివేతకు పాల్పడితే అధికారులు చూసి చూడనట్లు ఉంటే గ్రామాల్లోని చెరువు శికాల వద్ద ఉన్న రైతులందరూ అదే పనికి తెగబడుతున్నారు. ఫలితంగా గ్రామాల్లోని చెరువులు కూడా విధ్వంసానికి గురై ప్రకృతి పర్యావరణం జీవవైవిద్యం సర్వ నాశనం అవుతుందని పర్యావరణ ప్రేమికుల బలమైన అభిప్రాయాలతో పాటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత రెండు సంవత్సరాలుగా తాల్లపూస పెల్లి గ్రామంలోని చెరువులో సుమారు రెండు ఎకరాలు బఫర్ జోన్ చక్కగా నింపేసుకున్న రైతు, అతని పై అధికారుల మోద్దు నిద్రకు ఉదాహరణగా నిలుస్తోంది"**



**తొలి సమయం మహబూబాబాద్ ప్రధాన ప్రతినిధి జూన్ 25:**
చెరువుల మట్టి బంగార మై పోయి బహుళ ప్రయోజనకారిగా అక్రమార్కులకు కాసులు పంటగా పరిణమించింది. జిల్లాలోని అనేక మండలాల్లో చెరువులను ఓపెన్ కాస్టు చేస్తూ తొవ్వేస్తున్నారు. చెరువుల వైశాల్యం ఏటికేటా తగ్గిపోయి చివరికి చెరువులు అదృశ్యమై పోతాయి చెరువులు భవిష్యత్తు తరాలకు మిగులకుండా ప్రశ్నార్థకంగా మిగిలిపోయే ప్రమాదం పొంచి ఉన్నదని, పర్యావరణ ప్రేమికుల బలమైన అభిప్రాయాలు కొనసాగుతున్నాయి. తాల్లపూస పెల్లి చెరువు చెరువు సుమారు ఏడు ఎకరాలు ఉంటుంది, ఇప్పుడు 5 కూరాలకు కచించించుకు పోయింది అని ఆ గ్రామ రైతు వాలేరు దశరథం కధనం ప్రకారం.. గత సంవత్సరం ఓ రైతు దుర్బుద్ధితో చెరువులోని బుఫర్ జోన్ లో పెద్ద గొయ్యి తవ్వాడు, ఆ మట్టితో బఫర్ జోన్ మొత్తం మట్టి తో నింపేసి ఎత్తు చేసాడు చెరువు శిఖం మరియు బఫర్ జోన్ సమానం చేసి రెండు పంటలకు అనుకూలమైన భూమిగా చదును చేశాడు. దీంతో చెరువు బఫర్ జోను అదృశ్యమై చెరువు చిన్న నీటి కుంటలాగా మిగులుతోందని రైతులు నిరసనను వ్యక్తం చేయగా ఇరిగేషన్ జిల్లా అధికారులు ఎమ్మార్వో పోలీస్ శాఖ వారు చర్యలు తీసుకున్నట్లుగానే తీసుకున్నారు తప్ప ఆ అక్రమ రైతుపై సరియైన చర్యలు తీసుకోలేదని,



నిర్లక్ష్యం వహించడం వలన ఆ రైతు అక్రమానికి మళ్ళీ రెక్కలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు..ఆ రైతుపై గత సంవత్సరము చర్యలు తీసుకోకపోవడం వలన ఈ సంవత్సరం కూడా మళ్లీ అదేతంగానికి తెరతీసాడని ఈదుల పూస పెల్లి రైతులు నిప్పులు చెరుగుతున్నారు . కనుక వెంటనే తాళ్ల పూసిపెల్లి చెరువు పూడ్చిన రైతుపై చర్యలు దూసుకొని బఫర్ జోన్ లోని మట్టి ని ఎఫ్టిఎల్లో ఏర్పాటు చేసిన బొందలను నింపాలని, తాళ్ల పూస పెల్లి లోని సుమారు 100 మంది రైతులు బలమైన అభిప్రాయాలతో పాటు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో ముష్కల్ రాములు బండారి మల్లికార్జున్ బండారి శంకరయ్య కందుకూరి దాసు శ్రీను బండారు సత్తయ్య బండారు మల్లయ్య కొమురెల్లి శీను తీగల శ్రీనివాస్ కందుకూరి సుదర్శన్ తదితరులు సుమారు 20మంది పాల్గొన్నారు. కనుక వెంటనే అధికారులు స్పందించి తాల్లపూసపెల్లి చెరువు వైశాల్యం దాని చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి చెరువుని కాపాడాలని తాల్లపూసపెల్లి రైతులు కోరుకుంటున్నారు.



# కూటమి కాన్ఫిడెన్స్ లెక్కంటో...



**విజయవాడ, జూన్ 25,**
ఏపీ పాలిటిక్స్‌లో మళ్లీ జగన్ వర్సెస్ పవన్ ఎపిసోడ్ ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు ఆ ఇద్దరి మధ్య నెక్ట్స్ లెవల్‌లో మాటల యుద్ధం కొనసాగింది. ఇక ఏడాదిగా చూస్తే జగన్, పవన్ మధ్య అప్పుడప్పుడు డైలాగ్ వార్ నడుస్తున్నా ఇష్యూ బేస్డ్‌గా మాట్లాడి అక్కడితో వదిలేస్తున్నారు. ఇప్పుడు మరోసారి జగన్, వైసీపీపై పవన్ కౌంటర్లు వేస్తుండటంతో రాజకీయ వేడి రాజుకుంటోంది.జగన్ రెంటపాళ్ల పర్యటనలో ప్లకార్డులు, ఆ తర్వాత ఆయన కామెంట్స్‌తో పొలిటికల్ హీట్ పెరిగింది. వైసీపీ, జగన్ టార్గెట్‌గా పవన్ స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు. తొక్కి నార తీస్తామని, మక్కెలు విరగగొట్టి కూర్చోబెడతామంటున్నారు పవన్. అసాంఘిక శక్తులను ఏరివేస్తామన్నారు. రోడ్లెక్కి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే అసలు ఊరుకోమంటున్నారు. గొంతు కోస్తామని అంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సరదాగా ఇక్కడ ఎవరూ కూర్చోలేదంటున్న పవన్..అధికారంలో ఉన్నపుడు అరాచకాలు సృష్టించారని ఇపుడు కూడా అలాగే చేద్దామనుకుంటే లైట్ తీసుకునే ముచ్చటే లేదంటున్నారు.అంతే కాదు కూటమి ఐక్యతకు తాను ప్రాధాన్యత ఇస్తానని 20 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగుతుందని క్లారిటీగా చెబుతున్నారు పవన్. మళ్లీ జగన్ ప్రభుత్వం రానే రాదు..తాను మాట ఇస్తున్నానంటున్నారు పవన్. కనీసం పదిహేనేళ్లు కూటమి పవర్‌లో ఉంటుందని భరోసా ఇస్తున్నారు.అటు సీఎం చంద్రబాబు మాట తీరులోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు వాస్తవాలు చెప్పాలనే ఆలోచన బాబు ప్రసంగాల్లో స్పష్టమవుతోంది. అన్నీ చేసేశామని చెప్పటం లేదు కానీ..ఊహించిన దానికంటే ఎక్కువగా..చెప్పనివి కూడా చేశామని మాత్రం చెప్పగలను అంటున్నారు చంద్రబాబు. కూటమి అధికారంలోకి వచ్చాక ఎక్కడ ప్రయాణం మొదలైందో..ఏడాదిలో ఏం సాధించామో ప్రజలే విశ్లేషించుకోవాలని కోరుతున్నారు.అయితే అటు చంద్రబాబు, ఇటు పవన్ మాటల్లో అయితే వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. దీని వెనుక మర్మమేంటన్న దానిపై మాత్రం పెద్దఎత్తున డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ స్కీమ్‌లలో చాలావరకు అమలు చేశారు. ఇంకా ఒకటో, రెండో స్కీమ్‌లు పెండింగ్‌లో ఉంటే..వాటిని ఎప్పటి నుంచి ఇంప్లిమెంట్ చేస్తామో షెడ్యూల్ కూడా ప్రకటించేశారు.ఇక రోడ్లు బాగు చేశారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు ఫోకస్ పెడుతున్నారు. పైగా వైసీపీ వ్యవహరిస్తున్న తీరు తమకు ప్లస్ పాయింట్ గా మారుతుందని భావిస్తున్నారట కూటమి పెద్దలు. అపోజిషన్‌లో ఉన్నప్పటికీ అరాచకాలు, అడ్డగోలు మాటలు.. మాట్లాడుతున్నారని..వైసీపీని ప్రజలు ఓడించిందే అందుకని..రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదని అంచనా వేస్తున్నారట కూటమి లీడర్లు.ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న స్కీమ్‌లు..ఇప్పటికీ ప్రజల్లో వైసీపీపై వ్యతిరేకత ఉందన్న నమ్మకం..

## మాదకద్రవ్యాల పట్ల యువత
# అప్రమత్తంగా ఉండాలి

**యర్రగుంట్ల, జూన్ 25 :**




యర్రగుంట్ల గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో మాదకద్రవ్య నిరోధక వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల సీఐ నరేష్ బాబు, ఎక్సైజ్ సిఐ గోపికృష్ణ, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ త్రివిక్రమ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును చీకటిలో నెట్టకూడదు," అని పిలుపునిచ్చారు. పట్టణాలకే కాదు, చిన్నచిన్న గ్రామాల వరకు మాదకద్రవ్య వినియోగం విస్తరించడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు."గంజా, కోకైన్, హెరాయిన్, టొబాకో వంటి మాదక పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇవి వ్యక్తిగతంగా కాక సమాజానికే పెనుముప్పుగా మారుతున్నాయి. యువత ఇటువంటి మత్తు పదార్థాల నుంచి అప్రమత్తంగా ఉండాలి," అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి పై.. సుబేదారి పోలీస్ స్టేషన్లో..
# దళిత నేతల ఫిర్యాదు

**దళిత ఎమ్మెల్యే పై.. సీఎం వ్యాఖ్యలు గర్హనీయం**
**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో..**




**హనుమకొండ,జూన్ 25 :**
సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న ఒక వీడియోలో ఎమ్మెల్యే వేముల వీరేశం ను ఉద్దేశించి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ దీనిపై ముఖ్యమంత్రి పై కేసు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు హనుమ కొండ సిటీలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో మంగళవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కమలాపూర్ మండల మాజీ జెడ్పిటిసి మారేపల్లి నవీన్ కుమార్, సీనియర్ నాయకులు పోడేటి రామస్వామి, సరికొమ్ముల వెంకటేష్, మొలుగు దిలీప్, ములుగు పూర్ణచందర్, తొగరు బిక్షపతి, మాట్లరాజ కుమార్ తదితరులు పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు అందించారు. దళిత వర్గానికి చెందిన ఎమ్మెల్యే వేముల వీరేశమును ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "బట్టలూడదీసి నడిబజార్లో కొడతామని, నల్లగొండ క్లాక్ టవర్ వద్ద బట్టలూడదీసి .. పగలగొడితే" అంటూ అభ్యంతరకరమైన అగౌరవమైన ఉపయోగించడానికి వీలులేని భాషలో వ్యాఖ్యానించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దిబ్బ తీసాయని, బెదిరించేలా ఉన్నాయని వారన్నారు. ఈ ఫిర్యాదు పరిశీలించి విచారణ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో కోరారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి పై సుబేదారి పోలీస్ స్టేషన్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించడంతోపాటు చర్చనీయాంశమైంది.

### కాంగ్రెస్ హామీలపై
# సీఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ కవిత సవాల్

**సోనియాకు వేలాది పోస్టు కార్డులు పంపిన జాగృతి కార్యకర్తలు**

**హైదరాబాద్ జూన్ 25 :**
సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. అసెంబ్లీ సమావేశాలు పెట్టి ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ చేసిన మోసంపై చర్చిద్దాం. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడడం అలవాటైందని ఆరోపించారు.గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం... ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దాం. కేసీఆర్ దమ్మెంతా అన్నది ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ వచ్చింది. తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అది మరిచిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడడం బాధాకరం. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని అన్నారు.